31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 09 జనవరి 2026 పేజీలు : 8

## మహిళలందరూ చదవడం, రాయడం నేర్చుకోవాలి

◆జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్




**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జనవరి 8 :** మహిళలందరూ చదవడం, రాయడం నేర్చుకోవాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్ అన్నారు. గురువారం మెట్‌పల్లి పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా పట్టణ మహిళా స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు చదవడం, రాయడంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతూ మహిళలందరూ చదవడం, రాయడం నేర్చుకోవాలని, ఉల్లాస్ కార్యక్రమం నిర్దేశించిన పాఠ్యాంశాల వికాసం పుస్తకాల సిలబస్ పూర్తి చేసుకొని తెలంగాణ ఓపెన్ స్కూలింగ్ సిస్టం ద్వారా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి కమిషనర్ టి. మోహన్, ఏవో శ్రీనివాస్ గౌడ్, ఉల్లాస్ ప్రత్యేక అధికారి ప్రతాప్ రావు, డీఎంసీ సునీత, టీఎంసీ శివకుమార్, సిఓ జ్యోతి, మహిళా సంఘ సమాఖ్య సంఘ ప్రతినిధులు పద్మ, లత తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ప్రీ ప్రైమరీ

## పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు విలేఖరితిమ్మాపూర్ జనవరి 08 :** విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 33 ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించామని తెలిపారు. నైపుణ్యం గల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనను అందిస్తారని అన్నారు. ప్రత్యేక సెలబస్ ద్వారా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత, నాణ్యమైన విద్య అందుతోందని యూనిఫాం, పుస్తకాలు వంటివి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ఉచితంగా షూ అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రీ ప్రైమరీ స్కూళ్లలో పిల్లల నమోదు, హాజరు పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శన పర్లపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మూడవ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. రోజు చదవడం,రాయడం తప్పనిసరిగా అలవర్చుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు పాఠాన్ని చెప్పడమే కాకుండా విషయాన్ని అర్థం చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. బుధవారం బోధనను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సూరం స్వప్న, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్



◆ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** కృత్రిమ మేధ సాంకేతికలో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ పరుగులు పెడుతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు ఆయన హైటెక్ సిటీలో ఎయిడెన్ ఏఐ ఇంజనీరింగ్ కేంద్రం విస్తరణ పనులను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. రెండేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎకో సిస్టం వల్ల ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇవ్వాళ తెలంగాణా వైపు చూస్తున్నాయని ఆయన తెలిపారు. ఎయిడెన్ ఏఐలో ప్రస్తుతం 500 మంది నిపుణులు పనిచేస్తుండగా వచ్చే రెండేళ్లలో మరో 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. న్యూజెర్సీలోని ప్రిన్స్ టన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ కృత్రిమ మేధలో నూతన ఆవిష్కరణల ద్వారా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఏఐని విస్తృత కార్యకలాపాలకు అభివృద్ధి చేసే సంస్థలను తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో సంస్థ సిఇఒ కిరణ్ వెంట్రప్రగడ, సిఒఒ శ్రీని కమిడి, కవితా మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి

## 15 గుంటల భూమి కేటాయింపు

◆విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ ,జనవరి 08 :** శాతవాహన విశ్వ విద్యాలయ పరిధిలోని 15 గుంటల భూమిని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణానికి కేటాయిస్తూ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (కార్యనిర్వాహక మండలి) నిర్ణయం తీసుకున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 24న జరిగిన 84వ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మల్కాపూర్ జంక్షన్ నుండి చింతకుంట వెళ్లే రహదారిలో, యూనివర్సిటీ వెస్ట్ గేట్ (పడమర ద్వారం) పక్కన ఉన్న స్థలాన్ని ఈ భవన నిర్మాణం కోసం కేటాయించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించి అధికారికంగా 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ల'ను కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు అందజేసినట్లు వీసీ వివరించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

2లో

## జిల్లా ఏర్పాటు చేసి పివి రుణం తీర్చుకోండి

◆పోరాటాలతో హుజురాబాద్ జిల్లా సాధ్యం

◆ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

◆హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. హుజురాబాద్‌లో ర్యాలీ



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**
హుజురాబాద్ కేంద్రంగా మాజీ ప్రధాని,భారతరత్న,బహుభాషా కోవిదుడు,స్థితప్రజ్ఞ,దివంగత పివి నరసింహారావు పేరుతో జిల్లాను ప్రభుత్వం ఏర్పాటు చేసి నాటి పివి రుణం తీర్చుకోవాలని,లేకుంటే.. ప్రజలే పోరాటాలద్వారా సాధించుకోవాలని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పివి జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ ఐక్య కార్యాచరణ కమిటీ (జెఏసి) ఆధ్వర్యంలో గురువారం స్థానిక పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్,జెఏసి కన్వీనర్ భీమోజు సదానందం మాట్లాడుతూ.. హుజురాబాద్‌ను జిల్లా చేసేందుకు సంబంధించి 14 మండలాలు, ఆరు లక్షల జనాభా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం పునర్విభజన ప్రస్తావన అసెంబ్లీలో తెచ్చినందున హుజురాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలన్నారు ఇందుకోసం

2లో

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి 15 గుంటల భూమి కేటాయింపు

**మొదటి పేజీ తరువాయి...**మాట్లాడుతూ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో, కరీంనగర్ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణను మరింత మెరుగుపరచడం కొరకు యూనివర్సిటీలో కొత్తపల్లి పోలీసు స్టేషన్ శాశ్వత భవన నిర్మాణం, నిర్వహించడం ప్రజలకు మరింత సేవలందించేందుకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ విజ్ఞప్తి మేరకు, విద్యార్థుల భద్రతను మరియు ఈ ప్రాంతంలో నిరంతర నిఘా అవసరాన్ని గుర్తించి యూనివర్సిటీ ఈ నిర్ణయం తీసుకున్నందుకు వీసీకి, సీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ సోహం సునిల్, శాతవాహన విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్, డా. హరికాంత్, కంట్రోలర్ డా. డి.సురేష్ కుమార్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై సాంబమూర్తి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పాటు చేసి పివి రుణం తీర్చుకోండి

**మొదటి పేజీ తరువాయి...**ఇక్కడి ప్రజలు, వ్యాపారాలు,అన్ని వర్గాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. గతంలో ఉద్యమాల ద్వారానే తెలంగాణ సాధ్యమైందని, జిల్లా ఏర్పాటు కోసం మరోసారి ప్రజలు ఉద్యమించాలని అన్నారు. పివి దేశానికి ఎంతో చేసారని, ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించారని, అయన పేరుతో జిల్లాను ఏర్పాటు చేసి చిరస్థాయిగా అయన పేరు నిలిచేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నేతలు పలకల ఈశ్వర్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్ (బిఆర్ ఎస్) చింత శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, క్రషర్ రవీందర్ రావు, కట్కూరి మల్లారెడ్డి, విష్ణుదాసు గోపాలరావు, పొడిశెట్టి వెంకట్రాజం, భీమగోని సురేష్, విడపు రాజు, కొలిపాక శ్రీనివాస్ (బిజెపి), తాటిపల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుని పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్ పుట్టినరోజు గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి బిజెపికి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు కోరుకున్నారు. ఈ వేడుకల్లో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్, పెద్దపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మచ్చ గిరి రాము, నాయకులు మట్ట శంకర్, మల్లారపు అరుణ్ కుమార్, జంగేపల్లి పెద్ద శ్రీనివాస్, జంగేపల్లి సతీష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 8 :** పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా నోడల్ అధికారి మానుపాటి బన్నా అన్నారు. గురువారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను ఆయన ప్రత్యేక తనిఖీ బృందంతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మానుపాటి బన్నా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మరింత మెరుగైన పనితీరు, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ బృందం సభ్యులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

# రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి గుండెకాయ

**-హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు**
**-హుజురాబాద్లో.. తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ**
**-ఆవిష్కరించిన ఆర్డీవో రమేష్ బాబు**




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 8 :** రెవెన్యూ విభాగం ప్రభుత్వానికి గుండెకాయలాంటిదని, రెవెన్యూ ఉద్యోగులు ప్రజలకోసం నిరంతరం శ్రమిస్తున్నారని హుజురాబాద్ ఆర్డీవో ఎస్ రమేష్ బాబు అన్నారు. తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ హుజురాబాద్ యూనిట్ 2026 క్యాలెండర్ ను, డైరీని స్థానిక ఆర్డీవో స్.రమేష్ బాబు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలనలో రెవెన్యూ శాఖ కీలక భూమిక పోషిస్తుందన్నారు. తన చేతుల మీదుగా క్యాలెండర్, డైరీ ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, ఉద్యోగులు ఐక్యతతో ఉండాలని కోరారు. ఆవిష్కరించిన డైరీ ప్రతులను అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ళ కిషన్, ప్రధాన కార్యాదర్శి బండి రమేష్, అసోసియేట్ అధ్యక్షులు, యం.సమ్మయ్య లకు ఆర్డీవో అందజేశారు. అసోసియేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా గా నియమితులైన సైదాపూర్ నాయబ్ తహసీల్దార్ పి.నాగార్జున, వీణవంక గిర్దావర్ జే.నర్సయ్య లను ఆర్డీవో, అసోసియేషన్ ప్రతినిధులు అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి బి.భాస్కర్, నాయబ్ తహశీల్దార్లు సి.సందీప్,పి.సాయికృష్ణ, అసోసియేషన్ కరీంనగర్ జిల్లా బాధ్యులు కె.ప్రసాద్, టి.శేఖర్, కె.ప్రవీణ్ కుమార్, డి.శివ ప్రసాద్,హుజురాబాద్ యూనిట్ ప్రతినిధులు డి.రవీందర్ రావు, పి.వినోద్,జి.కార్తీక్, సి.హెచ్.సమ్మేశ్వర్, జి.రాకేశ్,ఇతర అసోసియేషన్ నాయకులు ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## "కుటుంబ సమస్యల నుంచి గురుకుల విద్యార్థుల వరకూ

# సేవా యోధుడు దార మొండయ్య(మధు)"

**-"సమాజానికి అరుదైన ఆస్తి నిరుపేదల గుండెల్లో దార మొండయ్య (మధు)**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాం పూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామా నికి చెందిన దార మొండయ్య (మధు) నేడు కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదుడ నిరుపేదలకు అండగా, బాధితులకు భరోసాగా మారిన సేవా ప్రతీకగా నిలిచారు. కీర్తిశేషులు దార మధునవ్వ రాజమల్లయ్య పుణ్య దంపతుల కుమారుడైన మధు, తల్లిదండ్రులు కూలీ పనులతో జీవనం సాగించినప్పటికీ వారి కష్టజీవన విలువలను తన రక్తంలో మోసుకుంటూ,మాటలకే పరిమితం కాకుండా చేతలతో సేవ చేసే వ్యక్తిగా సమాజంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. చిన్ననాటి నుంచే పేదరికాన్ని అనుభవించిన ఆయన, అదే అనుభవాన్ని తన బలంగా మార్చుకుని నేటి సమాజానికి దారిచూపే స్థాయికి ఎదిగారు. 2004 సంవత్సరం నుంచి నేటి వరకు కుటుంబ, సామాజిక సమస్యలతో అల్లాడుతున్న వందలాది బాధితులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా న్యాయం, పరిష్కారం, భరోసా అందిస్తూ అండగా నిలుస్తున్నారు. నిరుపేద ఎక్కడ ఆపతిలో ఉన్నా "మధు ఉన్నాడు" అనే నమ్మకం ప్రజల్లో బలంగా నిలిచింది. తన వద్దకు వచ్చిన ప్రతి బాధితుడిని కుటుంబ సభ్యుడిలా భావించి, సమస్య తీవ్రతను అర్థం చేసుకుని, చట్టపరమైన అవగాహనతో పాటు మానవీయ దృష్టితో పరిష్కారం చూపడం ఆయన సేవా విధానానికి నిదర్శనం. 2015 సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేస్తూ, పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా సేవలు అందిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా ఎటువంటి స్వార్థం లేకుండా చేసిన సేవలు అనేక కుటుంబాల్లో ఆశలు నింపాయి. విద్యా, వసతి, భద్రత, హక్కుల పరిరక్షణ వంటి అంశాల్లో విద్యార్థులకు అండగా నిలిచి, వారి జీవితాలకు దిశానిర్దేశం చేశారు. ఈ నిరంతర సేవలకు గుర్తింపుగా దార మొండయ్య (మధు) ఇప్పటివరకు ఆరు జాతీయ పురస్కారాలు, ఆరు రాష్ట్ర పురస్కారాలు అందుకోవడం విశేషం. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆయన పేరు సేవకు మరో పేరుగా మారింది. ప్రస్తుతం టిజిపిఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడిగా, మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బాలురు పేరెంట్స్ కమిటి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నిరుపేదల గుండెల్లో నమ్మకంగా, బాధితుల జీవితాల్లో వెలుగుగా నిలుస్తున్న ఇలాంటి సేవా యోధులను ప్రభుత్వం తప్పక ఆదుకోవాలని, ఎందుకంటే ఇలాంటి వ్యక్తులు సమాజానికి చాలా అరుదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట కార్యక్రమం నిర్వహించడం కమాన్‌పూర్ విద్యుత్ అధికారులు తెలిపారు. మంగళవారం మండలంలోనిపేరపల్లి గ్రామపంచా యతీ పరిధిలో నిర్వహించిన విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం విజయవంతం గా ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య,విద్యుత్ సిబ్బంది కృష్ణ,రవి,శ్రీధర్ మరియు వారి సిబ్బంది పాల్గొని గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్థుల నుంచి విద్యుత్ సరఫరా,లైన్ సమస్యలు, ట్రాన్స్ ఫార్మర్ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు స్వీకరించి,వాటిని సత్వరమే పరిష్కరించారు. అధికారుల తక్షణ స్పందనతో సమస్యలు పరిష్కారమ వ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులను ప్రశంసించారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుష్య మాసం గురువారం రోజున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పనకంటి మురళీ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారని ఇప్పటినుండి ప్రతి రెండో గురువారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ సత్యనారాయణ తెలిపారు.

# శారీర దృఢత్వానికి కరాటే ఎంతో దోహదపడుతుంది

### -మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లెందు ప్రభాకర్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (08) :** శారీర దృఢ త్వానికి కరాటే ఎంతో దోహదపడుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లందు ప్రభాకర్, కస్తూర్బా గాంధీ స్కూల్ ప్రత్యేక అధికారిణి రజిత అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ రాణి లక్ష్మీబాయి ప్రసిక్షణ్ పేరుతో కరాటే కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థినీలకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, కస్తూర్బా గాంధీ ప్రత్యేక అధికారిణి గురువారం ప్రారంభించగా కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ ఆయా పాఠశాలల విద్యార్థినిలకు కరాటే శిక్షణను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల్లో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందించడం కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమాన్ని విద్యార్థినీలు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. మోడల్ స్కూల్ ఇన్చార్జ్ స్వర్ణలత, కస్తూర్బా గాంధీ పీటీ సరిత ఆయా విద్యార్థినిలు పాల్గొన్నారు.



# అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### -మెట్‌పల్లి రెంజ్ అధికారి ప్రదీప్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (08) :** అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి రెంజ్ అదికారి ప్రథీప్ అన్నారు. ఇబ్రహిం పట్నం మండల కేంద్రం లో నిప్పు అడవికి ముప్పు కార్యక్రమం గురువారం నిర్వహించారు. తహశీల్దార్, ఎంపిడిఓ కార్యలయ అవరణంలో గ్రామస్థులకు, రైతులకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా అయన మాట్లాడుతు అడవికి వెళ్లే పశువుల, గొర్రెల కాపరులు, అటవీ ఉత్పత్తులను సేకరించే వారివల్ల అడవికి నిప్పు పెట్టడం వల్ల క్రమేణా అటవీ విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు. దీనివల్ల ఏటా వర్షపాతం కూడా తగ్గిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అడవులకు నిప్పు పెట్టే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటయన్నారు. వేసవి కాలంలో అడవిలో జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ సిహెచ్ గణేష్, డిప్యూటీ రెంజర్ అరుణ్ కుమార్, ఎపియం ఎ శంకర్, మండల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌బిట్ అదికారులు గాండ్ల మధు సుధన్, ఎస్ ప్రథీప్, వాచర్ బి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# తగ్గేదేలే అంటున్న 15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నజ్జు

### -రోజురోజుకు 15వ వార్డులో వేడెక్కుతున్న రాజకీయం

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 08 :** కోరుట్ల పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజు రోజుకు వేడెక్కుతోంది. ఈ క్రమంలో 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నజ్జు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ఈ సందర్భంగా నజ్జు మాట్లాడుతూ కౌన్సిలర్ అంటే ఏసీ కారులో తిరిగే ఉద్యోగం కాదు. కౌన్సిలర్ అంటే ఐదేళ్లు ప్రజలకు సేవ చేసే సేవకుడు. వారంలో కనీసం ఒక్కసారి డ్రైనేజీ శుభ్రం చేయాలి, రోడ్లు క్లీన్ చేయాలి. వీధి దీపాలు చెడిపోతే రెండు రోజుల్లోనే పరిష్కరించాలి. కానీ ఏసీ కార్లు, పెద్ద బిల్డింగులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కౌన్సిలర్ పనికాదు" అని స్పష్టం చేశారు. వార్డు ప్రజలు అధికారాన్ని ఇస్తే ఇష్టారాజ్యంగా వ్యవహరించడం కాదు, ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 15వ వార్డులో సేవ చేసే అర్హత తనకే ఉందని నజ్జు ధీమా వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా వార్డు ప్రజల మధ్యే ఉంటూ, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. నజ్జు భాయ్ అంటే నేను ఉన్నాను అన్న నమ్మకం ప్రజలకు ఉంది. 24 గంటలు ప్రజల సేవకుడిగా పనిచేస్తా. ఒక్క అవకాశం ఇవ్వండి, నన్ను కౌన్సిలర్‌గా గెలిపించండి. ప్రతి సమస్యను ముందుండి నడిపిస్తా. కోరుట్ల పట్టణంలోనే 15వ వార్డును శానిటేషన్‌లో నంబర్ వన్ వార్డుగా తీర్చిదిద్దుతా అని నజ్జు పేర్కొన్నారు.



### ఎండపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్‌ను

# సందర్శించిన ప్రత్యేక పరిశీలక బృందం

**చురకలు విలేకరి ఎండపల్లి జనవరి08 :** ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎండపల్లిని జిల్లా విద్యాశాఖాధికారి నియమించిన ప్రత్యేక పరిశీలక బృందం నోడల్ అధికారి శ్రీ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో సందర్శించింది. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు, బోధన విధానం, సైన్స్ ప్రయోగాలు, గ్రంథాలయ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల ప్రశాంత వాతావరణంతో నేర్చుకోవడానికి అనుకూలంగా ఉందని, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల నేర్చుకునే తీరు బాగుందని నోడల్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా నాణ్యత ప్రమాణాలతో ఉందని ప్రశంసించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశీలక బృంద సభ్యులు విజయ్, చుక్కయ్య, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## అమ్మకపెట్‌లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని అమ్మక్కపెట్ గ్రామంలో గురంవారం స్వశక్తి సంఘాలు లేని సభ్యులకు వారికి చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ సిహెచ్ గణేష్, ఎపియం ఎ శంకర్, మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎలాల వెంకట్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బర్దిపుర్‌లో ఉచిత వైద్య శిబిరం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని బర్దిపూర్ గ్రామంలో గురువారం మెట్ పల్లి సంఘం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రామచందర్ రెడ్డి ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో 150 మందికి పైగా చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగం అమృత, ఉప సర్పంచ్ బీంకర్ అఖిలేష్, మాజీ సర్పంచ్ సంగం సాగర్, వార్డుల సభ్యులు వంశీ, రాకేష్ పంచాయితీ కార్యదర్శి దివాకర్, ఆర్‌యంపి నవీన్, కిషన్ గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 8 :** హిందువులు పవిత్రంగా భావించే యమునా నదిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు ఖండించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవలే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసిఆర్ నోరు యమునా నది కంటే కంపు అని వ్యాఖ్యానించడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని, యమునా నదిని హిందువులు పవిత్ర నదిగా భావిస్తారని వెంటనే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కిన పెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, నరేందుల శ్రీనివాస్, ఖాశెట్టి ప్రభాకర్, కొత్తకొండ బాలన్న, గాదాసు భూమన్న, ఎడముల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం, బాశెట్టి దుబ్బరాజం, నరేందర్, బొందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయం

**-జిల్లా విద్యాధికారి కె, రాము**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 08 :** తాను పని చేస్తున్న పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులు యాలం కొండాల్ రెడ్డి ని జగిత్యాల జిల్లా విద్యాధికారి కె,రాము అభినందించారు. వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కొండల్ రెడ్డి తన పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో రూ. 3.65 లక్షల తో చేపట్టిన పలు కార్యక్రమాలను గురువారం ప్రారంభించారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ను నాలుగు బృందాలుగా విభజిస్తూ హౌసెస్ ఏర్పాటుతో ప్రత్యేక కార్యక్రమానికి విద్యా శాఖ శ్రీకారం చుట్టింది. ఇందు లో భాగంగా ఒక్కో గ్రూపు విద్యార్థికి ఒక్కోరకమైన క్రీడా దుస్తులు పూర్వ విద్యార్థుల దాతృత్వంతో అందజేశారు. దీంతో పాటు విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ అందించేందుకు గత ఎనిమిది ఏళ్ల క్రితం ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ పునరుద్ధరించి విద్యార్థులకు తాగునీటి వసతికి కల్పించారు. నాలుగు మరుగుదొడ్లు నిర్వహణ లేకపోవడంతో వీటిని మరమ్మ త్తు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చారు.ప్రధానద్వారం గేటు, పాఠశాల బోర్డు,నూతన భవనం రక్షణ కోసం ప్రత్యేక గేటు,తదితర కార్యక్రమా లను చేపట్టారు.వీటిని స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి జిల్లా విద్యాధికారి చేతుల మీదుగాగురువారం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధి కారి రాము మాట్లాడుతూ పనిచేసే పాఠశాలలో విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉపాధ్యాయులు పాటుపడడం అభినందనీయమని పేర్కొన్నారు.పూర్వ విద్యార్థుల ద్వారా సేవలు పొందిన విద్యార్థులు భవిష్యత్తు లోఉన్నతస్థాయికి ఎదిగి సేవాభావాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.జిల్లా విద్యాశాఖ ద్వారా పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పనకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.పాఠశాల విద్యార్థులు ఆంగ్లంలో ఉపన్యసించిన తీరును చూసి జిల్లా విద్యాధికారి హర్షం వ్యక్తం చేశారు.కొండల్ రెడ్డి సేవా తత్పరత ఉపాధ్యాయులకు ఆదర్శ నీయమనికొనియాడారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోరాణించాలని సూచించారు.భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల ఆట వస్తువుల కోసం స్థానిక సర్పంచ్ కవిత రూ.5 వేలు,ఉప సర్పంచ్ గండ్ర ప్రతాప్ రావు వారి తల్లి విజయలక్ష్మి జ్ఞాపకర్థం రూ.5 వేలు, మాజీ ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి కుర్చీలు,టేబుల్,కార్పెట్ విరాళంగా అందించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కవిత,ఉప సర్పంచ్ గండ్ర ప్రతాప్ రావులను అధికారులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ చంద్ర శేఖర్, మండల విద్యాధికారి ప్రభాకర్, ఆర్ ఐ రాజేశ్వరి,ప్రధానోపాధ్యాయులు నందయ్య,మాజీ సర్పంచులు మెరుగు మురళీ గౌడ్,బండమీది ముత్తయ్య, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, వార్డు సభ్యులు ఎర్రోళ్ల దీపక్, ఎనగనందుల నరేష్, సిఆర్పి వైద్య వెంకటేష్, ఉపాధ్యాయులు, వివిధ యువజన, కుల సంఘాల నాయకులు తదితరు లు పాల్గొన్నారు.



# ఓసి ఐక్యవేదిక సింహగర్జన సభను విజయవంతం చేయండి

**-జగిత్యాల జిల్లా ఓసి జెఏసి కన్వీనర్ మహంకాళి రాజన్న**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 08 :** ఈనెల 11 న వరంగల్ లోనిర్వహించే ఓసి జెఏసి సింహ గర్జన సభను విజవంతం చేయాలని జగిత్యాల జిల్లా ఓసి జెఏసి కన్వీనర్ మహంకాళి రాజన్నపిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో గురువారం చలో వరంగల్ సింహగర్జన ఓసి జెఏసి సభకు సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం రాజన్న మాట్లాడుతూవైశ్య, బ్రాహ్మణ రెడ్డి,వెల్మ,మా ర్వాడి, అగ్రవర్ణాల పేదలు రాష్ట్ర, జాతీయస్థాయిలోవిద్య, వైద్య, ఉద్యోగ,ఉపాధి,రాజకీయ రంగాల్లో రిజర్వేషన్‌లు లేక నష్టపోతున్నారని,ఓసి కమిషన్ ఏర్పాటు చేసి,ఓసి జనాభా ప్రాతి పదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఒసి జెఏసి కో కన్వీనర్ దుద్దిల్ల రాజశేఖర్‌శర్మ,నాయకులు గద్దం భాస్కర్ రెడ్డి, బండారి చంద్రశేఖర్,సత్య నారా యణ రెడ్డి,గంగారెడ్డి,జనార్ధన్ వెల్గటూర్ వైశ్యసంఘం అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్, బీరెల్లి శ్రీనివాస్, గుండ ప్రభాకర్ గుండ సుధాకర్,జైశెట్టి రాజు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం తనిఖీ



**చురకలు విలేకరి, మల్లాపూర్, జనవరి 8 :** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం డిడబ్ల్యుఓ నరేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భవతులకు పౌష్టికాహారం అందించే తీరు ప్రక్రియను వారు పరిశీలించారు. పిల్లల మానసిక వికాసానికి ఆటపాటల ద్వారా ఆకట్టుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేలు నరేష్, ఉప సర్పంచ్ వంగ పోతయ్య, అంగన్వాడి టీచర్ ఆమేటి శ్రీలత, దాసరి లక్ష్మి, పాల్గొన్నారు.

# పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జనవరి 8 :** మెట్‌పల్లి మండల రంగారావుపేట్ గ్రామంలో మండల పరిషత్ యూపిఎస్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చొరవతో బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి నిధుల నుంచి రూ. 2.50లక్షలు మంజూరవగా గురువారం సర్పంచ్ గుర్రం బాలరాజ్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ప్రారంభించారు. తనవంతు గా గ్రామ అభివృద్ధికై ప్రజలకోసం హహర్నిశల కృషి చేస్తానని బాలరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేణి పెద్దరాజన్న, కార్యదర్శి కళ్యాణ్,చంద్రయ్య, భూమారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జర్సీల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో గురువారం క్రికెట్ క్రిడకారులకు తోపారపు హరిష్ జర్సిలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాగేష్ టింకు జర్సిలను అందించి క్రిడలలో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో అరె రోహిత్, దోనికెన ప్రశాంత్,బత్తుల రాజు,అరె అరుణ్ క్రికెట్ జట్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల,జనవరి 08 :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గంలోని ఏఎస్సార్ తండా, పాటిమీది తండా తదితర గిరిజన తండాలలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే నియోజకవర్గంలోని పలు తండాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

# అడవికి నిప్పు ...పర్యావరణానికి ముప్పు...



**చురకలు విలేకరి,రాయికల్,జనవరి 8 :** అడవులను రక్షించడం మనందరి బాధ్యత అని అడవులకు నిప్పు అంటిస్తే పర్యావరణానికి ముప్పు కలుగుతుందని అటవీ సెక్షన్ అధికారి ఎస్.కె విజయ్ కుమార్ అన్నారు.గురువారం రాయికల్ మండలం ఆటవి గ్రామం వడ్డెర కాలనీ లో అడవుల సంరక్షణపై గ్రామస్తులకు ఆటవిశాఖ అధికారులు అవగాహన కల్పించారు. భావితరాలకు ఆటవి సంపదను అందించాలని పర్యావరణ పరిరక్షణతోనే వర్షాలు వాతావరణం సమతుల్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్,ఉప సర్పంచ్ బోదాసు రాజేష్,అటవీ అధికారి చంద్రశేఖర్,రత్నాకర్,బేస్ క్యాంప్ సిబ్బంది, గ్రామస్తులు లక్ష్మణ్,రాజారెడ్డి, వెంకటేష్, బుజ్జయ్య,రాజం,భీమయ్య పాల్గొన్నారు.

# జైన సొసైటీ ధాన్యం అవకతవకలపై ఫిర్యాదు

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 8 :** ధర్మపురి మండలంలోని జైన సహకార సంఘం పరిధిలో జరిగిన ధాన్యం కొనుగోలు అవినీతి పై బీజేపీ నాయకులు నల్లవెల్లి సుజన్ రెడ్డి రాష్ట్ర సివిల్ సప్లయ్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కు ఫిర్యాదు చేసారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. ఆయన వెంట మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కార్యదర్శి లవన్, నాయకులు రాందాసు విజయ్, ప్రభాకర్ నాయకులు తదితరులున్నారు.

# భీమన్న జీవితం ప్రజలకోసం అంకితం

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ**

**-అమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో అర క్వింటాల్ బియ్యం వితరణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 08 :** సిపిఐ ఎంఎల్ జనశక్తి జోనల్ కమీటి కార్యదర్శి భీమన్న అలియాస్ బత్తిని రాజయ్య జీవితం ప్రజలకోసం అంకితమైందని ఎంఆర్పిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ పేర్కొన్నారు.అమరుడైన ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన బత్తినిరాజయ్య తల్లి బత్తిని నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అటు అన్న రాజయ్యను తండ్రి బాలయ్యను తల్లి నరసవ్వలను కోల్పోయి ఒంటరిగా ఉండిపోయి కడు నిరుపేదరికాన్ని అనుభవిస్తున్న బాలవ్వ కు ఎల్లారెడ్డిపేట మండల అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఆకుల మురళిగౌడ్ తనవంతు సహాయంగా అర కింటల్ బియ్యాన్ని గురువారం వితరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. దుమాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అందే సతీష్ మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్‌లు తమ వంతుగా ఆర క్వింటాల్ బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజే శారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ సమాజమేనా తల్లిదండ్రులు అని చివరకు ఆయన తల్లిదండ్రుల ను కూడా చూసుకోకుండా పోరుబాట లో అమరుడయ్యాడన్నారు.అమ్మ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆకుల మురళి గౌడ్ తన తల్లిదండ్రుల పేరిట అనేక మంది నిరుపేద కుటుంబాలను తోచినంత సహాయం అందించి ఆదుకుంటున్నారన్నారు సమాజంలో మానవత్వం కంటే మించింది ఏదిలేదని పలువురికి మురళిగౌడ్ సహాయం చేసి నిరూపిస్తున్నారన్నారు,ఈ నిరుపేద కుటుంబానికి దాతలు ఇంకెవరైనా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.దుమాల సర్పంచ్ శరవిందు,ఎజిపి పసుల కృష్ణ,మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్, నాయకులు బండారి బాల్రెడ్డి,సిరిపురం రాజిరెడ్డి,మానుక కుమార్ యాదవ్ , బత్తిని శ్రీనివాస్,దుంపనపల్లి సతీష్, బట్టు రాజు యాదవ్,పిల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

**-మంథని మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జనవరి 8 :** క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసానిస్తాయని యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలని మంథని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మూల సరోజన పురుషోత్తం రెడ్డి అన్నారు.గురువారం శ్రీపాద కాలనీ లో మెగా క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి కప్‌ను పోటీలను ఆమె ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడ పట్ల ఆసక్తి పెంపొందించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని యువకుల్లో ఐకమత్యతకు ఇది ఎంతో దోహదం చేస్తుందని ఆమె పేర్కొన్నారు.యువతి యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆమె ఆకాంక్షస్తూ దేశ ప్రతిష్టతకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశి భూషణ్ కాచే,కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ పాపారావు, మాజీ వార్డ్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పేరవేన లింగయ్య యాదవ్, విద్యార్థి జేఏసీ నాయకులు బెజ్జంకి డిగంబర్, బండారి సమ్మయ్య,అక్కపాక సది,మిడివెల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద తీర్చడానికి

# గ్రామస్తుల నిర్ణయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 08 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో గ్రామస్తు లు గురువారం కమిటీగా ఏర్పడి కోతుల బెడదను తొలగించుకోవడానికి తీర్మానం చేశారు.సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య అధ్యక్షతన అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసుకొని కోతులు కుక్కలు గ్రామంలో ఇబ్బందికరంగా మారాయని అన్నారు చిన్నపిల్లలు మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని తక్షణమే వీటి నుండి రక్షణ పొందే విధంగా పది మంది పెద్ద మనుషులతో కమిటీని ఏర్పాటు చేశారు ప్రతి ఇంటికి కొంత నగదును జమ చేసుకొని ఆరు నెలల కాలం వరకు కోతులు కుక్కల బెడద తీర్చుకోవాలని సమిష్టిగా నిర్ణయం తీసుకున్నారు.ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి గ్రామస్తులు కుల సంఘాల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను

## మర్యాదపూర్వకంగా కలిసిన జి.యం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ని గురువారం నూతనంగా బాధ్యతలను స్వీకరించిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి పరిచయం చేసుకున్నారు. సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వారికి తెలియజేసి, ఏరియాలోని వివిధ గనుల విస్తరణలో భాగంగా భూసేకరణ కోసం సహాయ సహకారాలను అందించాలని వారిని కోరారు. అనంతరం ఎస్.డి.సి. బాణోత్ రాములు ని మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, జూనియర్ ఎస్టేట్స్ అధికారి మణిదీప్ రెడ్డి, పాల్గొన్నారు.

## సింగసముద్రం

## ఆయకట్టు భూములకు నీరు విడుదల



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జనవరి 08 :** సింగసముద్రం దిగువన ఉన్న ఆయకట్టు ప్రాంతానికి ఎల్లారెడ్డిపేట,బొప్పాపూర్,సర్పంచులు ఎలగందుల నర్సింలు,ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డిలు బుధవారం తూం షటర్ల ను ఎత్తి నీటిని విడుదల చేశారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు కోరుట్లపేట సర్వాయిపల్లి,బొప్పాపూర్,గొల్లపల్లి,నారాయణపూర్,గ్రామాలలోని సుమారు 1200 ఏకరాల ఆయకట్టుకు జీవానాదారం ఈ సింగసముద్రం రెవిన్యూ,నీటి పారుదలశాఖ అధికారులు 1200 ఎకరాలకు తైబంధి తక్తాను నిర్ణయించాగా ఈ మేరకు నీటిని బుధవారం సర్పంచ్‌లు విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అద్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, రైతులు గుండాడి వెంకట్ రెడ్డి,వెంకట నర్సింహా రెడ్డి, మేడుసు నారాయణ రెడ్డి, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం చెట్లను

## నరికిన వ్యక్తికి 2000 ఫైన్



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట జనవరి 08 :** హరితహారం క్రింద గ్రామపంచాయతీ ఆద్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఓక వైపుచెట్లను పెంచుతుండగా మరోవైపు కొందరు గ్రామస్తులు తమతమ షాపులకు,షటర్లకు,డోర్లకు అడ్డంగా ఉన్నాయనే పేరుతో ఆక్రమంగా నరికివేస్తూ అడ్డంగా దొరికిపోతున్నారు.దీంతో గ్రామ పంచాయతీ సిబ్బంది వేసే ఫైన్‌కు వారు లబోదిబోమంటున్నారు.ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల పాత రైస్ మిల్ వెనకాల రోడ్లో హరితహారం చెట్లను నరికి వేసిన దేవరాజు అనే వ్యక్తికి గురువారం 2000 రూపాయల ఫైన్ వేసినట్లు గ్రామపంచాయతీ సిబ్బంది తెలిపారు.

## విశ్వ బ్రాహ్మణ సమస్యలపై

## ఎమ్మెల్యే చొరవ అభినందనీయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అసెంబ్లీ సమావేశాల వేదికగా విశ్వ బ్రాహ్మణ సమస్యలను బలంగా ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరడంపై పెద్దపల్లి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం హర్షం వ్యక్తం చేసింది. గురువారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపుగా పూర్వకంగా కలిసిన సంఘం నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాని అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సమాజ సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చూపిన చొరవ అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజు సురేంద్ర చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి, రాష్ట్ర నాయకులు మియాపురం వీరాచారి, జిల్లా నాయకులు వేదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జనప్ప జగదీశ్వరా చారి, నస్పూర్ మండల అధ్యక్షులు సిరికొండ సురేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ.క్లబ్ నందు రామ గుండం-3 ఏరియా సేవా,లేడీస్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకర రావు,శ్రీమతి వెంకటలక్ష్మి నాగేశ్వర రావు అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి శ్రీమతి మాలతి - ఎల్.వి. సూర్య నారాయణ,డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్,సతీమణి శ్రీమతి విజయ లక్ష్మి - వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఇ & యం సతీమణి శ్రీమతి పద్మ - తిరుమలరావు,హాజరయ్యారు. వేడుకలలో భాగంగా ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలం దరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఇది మన పూర్వీకులు ఇచ్చినటువంటి గొప్ప



సాంప్రదాయమని,దీనిని భవిష్యత్ తరాల వారికి కూడా అందజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తద్వారా సంస్కృతి,సాంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని అన్నారు. ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో ఉంచుకుని,ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు సన్మార్గంలో నడుస్తారన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనేందుకు పిల్లలను,తోటి మహిళలను ప్రోత్సహిం చాలన్నారు.ఈ వేడుకలలో భాగంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల బొమ్మలను చక్కగా అలంకరిం చిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు.ఈ సంవత్సరం వేడుకలలో ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ కొలువైన శ్రీరాముని నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టుకుందన్నారు.ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు.బొమ్మల కొలువులో భాగంగా రామాయణం ఘట్టం,అష్ట లక్ష్ములు,ఆదివరాహస్వామి, లక్ష్మీనరసింహ స్వామి,వినాయకుడు, కృష్ణుడు,తదితర దేవీ దేవతల విగ్ర హాలు,ఇతర అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి.అంతే కాకుండా క్లబ్ పరిసరాలలో వేసిన రంగవల్లులు,పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే వివిధ ఏర్పాట్లు ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి.పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణులను కాపాడటం లాంటి అంశాలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అవగాహన కల్పించేలా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు.ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా మాజీ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావులు హాజరై బొమ్మల కొలువును వీక్షించారు.వారు మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదా యలను ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం చాలా బాగుందని అందరి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1,2,భూపాలపల్లి, ఏరియాల సేవా,లేడీస్ అధ్యక్షురాల్లు అనితలలిత్‌కుమార్,వనజా వెంకటయ్య, సునీత రాజేశ్వర్ రెడ్డి, లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు హరిత, లావణ్య, నిఖిత , కోమలి, శైలజ, లక్ష్మీ, లతో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు నిర్మాణ స్థలంపై న్యాయవాదుల నిరసన

**-పెద్దపల్లి పట్టణంలోనే కోర్టు భవనం నిర్మించాలి**

**-గుట్ట ప్రాంతంలో కోర్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 8 :** జిల్లా కోర్టు భవన నిర్మాణ స్థలం విషయంలో ప్రభుత్వ వైఖరిని పెద్దపల్లి న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.పట్టణంలోనే జిల్లా కోర్టును నిర్మించాలనే ఏకైక డిమాండ్‌తో గురువారం పెద్దపల్లి జిల్లా కోర్టు ముందు న్యాయవాదులు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు చింతలఫణి సత్య నారాయణ రెడ్డి,మల్లారెడ్డి రామిరెడ్డి, జూనియర్ న్యాయవాదులు అజయ్ క్రాంతి సింగ్,కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో జిల్లా కోర్టు నిర్మాణ కోసం కేటాయించిన స్థలం గుట్ట ప్రాంతంలో ఉన్నందున కక్షిదారులకు మాత్రమే కాదు,న్యాయమూర్తుల సిబ్బందికి,న్యాయవాదులకు కూడా అసౌకర్యంగా ఉంటుందని వివరిం చారు.ఆ ప్రాంతంలో విపరీతంగా అడవి జంతువులు ఉంటాయని,రక్షణ పరంగా ఏమాత్రం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కోర్టు నిర్మాణ స్థలం గత నాలుగు సంవత్సరాలుగా వివాదా స్పదంగా ఉందని,ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుపై ఉందని స్పష్టం చేశారు. న్యాయవాదుల అభిష్టానికి వ్యతిరేకంగా పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో స్థలం కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,పెద్దపల్లిలో కావలసి నంత ప్రభుత్వ స్థలంఅందు బాటులో ఉందిని,అక్కడే కోర్టు నిర్మాణం జరగా లని డిమాండ్ చేశారు.తాము చేస్తున్న పోరాటం న్యాయవాదుల స్వార్థం గురించి కాదని,న్యాయం కోసం వచ్చే కక్షిదారులను దృష్టిలో పెట్టుకొనే చేస్తున్నామని స్పష్టం చేశారు.కోర్టు నిర్మాణం అనేది వంద ఏళ్ల వరకు ఉండే పరిస్థితి కాబట్టి,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని సమస్యను పరిష్క రించాలని కోరారు.బార్ కౌన్సిల్‌లో కూడా మెజారిటీ సభ్యులు పెద్దపల్లి లోనే కోర్టు ఉండాలని సూచన చేయడం జరిగిందని,ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే పట్టణంలో భూమిని కేటాయించాలని కోరారు.పెద్దపల్లి పట్టణంలోనే జిల్లా కోర్టు నిర్మించేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, తదుపరి కార్యచరణలో భాగంగా అమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధంగా ఉన్నామని న్యాయవాదులు హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్ర మంలో న్యాయవాదులు డివి.రమణా రెడ్డి,తిరుపతిరావు,ఎస్ వి.రమాదేవి, శ్రీపతి సత్తయ్య,ఠాకూర్ హనుమాన్ సింగ్,నవీన్ ఉద్దండ,రెడ్డి శంకర్,కొండ బత్తుల ఆంజనేయులు,ఇమ్రాన్, వి.రమేష్,ఎస్.వెంకటేష్,బాబ్బీ,మౌటం శ్రీనివాస్,అసరి రమేష్,కావేటి సాయి, పి.శివ కుమార్,కే.శ్రవణ్ కుమార్, ఎస్.అశోక్,బి.గణేష్,నవీన్ సింగ్, టి.హరీష్,లవన్,బండి సురేష్,పొలవేని సతీష్,పుట్ట శ్రీకాంత్,కరుణాకర్, సాయి, శ్యాంబాబు,శ్రీనాధరెడ్డి,ఝాన్సీ,మమత, సుష్మ రెడ్డి,నర్సింగం న్యాయవాదులు పాల్గొన్నారు.న్యాయ వాదుల నిరసన దీక్షకు నిమ్మనపల్లి సర్పంచ్ వేల్పుల రమేష్,బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ సంగీభావం తెలిపారు.

# జిఎంను సన్మానించిన ఐఎన్టీయూసీ నాయకులు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** అర్జీ త్రి జిఎంగా నియామ కమై విచ్చేసిన సుంకర మధుసూదన్ నీ ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం కి ఐ ఎన్ టి యు సి నాయకుల పరిచయం కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్



రెడ్డి మాట్లాడుతూ,ఐఎన్‌టియుసి ఎల్లప్పు డూ కార్మికుల హక్కులు,సంక్షేమం కోసం పోరాటం చేస్తూనే సంస్థ అభి వృద్ధికి సహకరిస్తోందని తెలిపారు. కార్మికుల సమస్యలను యాజమాన్యానికి శాంతియుతంగా,క్రమబద్ధంగా తెలియ జేస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిఎం సుంకర మధుసూదన్ నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్మికులు ఐక్యతతో, క్రమ శిక్షణతో పనిచేస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో 18 సీసీ కెమెరాల ఏర్పాటు

**-సర్పంచ్ కొండ రమేష్ గౌడ్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 08 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు పర్యవేక్షణ చేస్తున్నాయని గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి సెల్ నెంబర్ 9440216447కు ఫోన్ చేయాలని గ్రామ ప్రజలను కోరారు.

## ఎస్ఆర్ఆర్ఎస్ సిపి 48 లక్షల నిధులతో డ్రైనేజీ పనులకు భూమి పూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 08 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోలో ఎస్ఆర్ఆర్ఎస్ సిపి మంజూరైన 48 లక్షల నిధులతో డ్రైనేజీ పనులకు సర్పంచ్ ఎలగందుల నర్సింలు గురువారం భూమిపూజ చేయడం జరిగింది.గిద్ద చెరువు స్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎఇ పృద్వీధర్‌కు సర్పంచ్ ఎలగందుల నర్సింహులు ఆద్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ సాభేరా బేగంగౌస్,సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి వైస్‌చైర్మన్ గుండాడి రాంరెడ్డి,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి,నంది కిషన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శీను,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎడ్లసందీప్ బైకడి రాజయ్య, కర్రోల్ల ఎల్లయ్య ఏర్పుల హనుమయ్యతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట కార్యక్రమం నిర్వహించడం కమాన్ పూర్ విద్యుత్ అధికారులు తెలిపారు. మంగళవారం మండలంలోనిపేరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య , విద్యుత్ సిబ్బంది కృష్ణ , రవి, శ్రీధర్ మరియు వారి సిబ్బంది పాల్గొని గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామస్థుల నుంచి విద్యుత్ సరఫరా, లైన్ సమస్యలు, ట్రాన్స్ ఫార్మర్ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు స్వీకరించి, వాటిని సత్వరమే పరిష్కరించారు. అధికారుల తక్షణ స్పందనతో సమస్యలు పరిష్కారమవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులను ప్రశంసించారు.

# ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంక్షేమానికి కృషి

**-జోనల్,జిల్లా గౌరవాధ్యక్షుడు ఓరుగంటి రమణారావు**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 8 :** ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని జోనల్, జిల్లా గౌరవాధ్యక్షుడు ఓరుగంటి రమణారావు అన్నారు. గురువారం టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 డైరీని అయన ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొనగా, రిటైర్డ్ టిఎస్ ఆర్టీసీ జిల్లా కమిటీ అధ్యక్షుడు కమటాల రవీందర్ ఆధ్వర్యంలో డైరీని ఆవిష్కరించారు. జగిత్యాల పట్టణంలోని ఎల్ జి గార్డెన్లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా కె హెచ్ పి రావు,ప్రధాన కార్యదర్శిగా జే రాజేశం, జాయింట్ సెక్రటరీగా యం ఏ హకీమ్,కోశాధికారిగా యంఎల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జె దేవయ్య,వి మురళీ ధర్,అసిస్టెంట్ సెక్రెటరీలుగా బి ఎల్ నర్సయ్య,జనార్దన్,పబ్లిసిటీ,ఆర్గనైజింగ్ సెక్రెటెరిలుగా ఎస్ఆర్రావు,జవహర్ లాల్లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి సుధాకర్,రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రావుతో పాటు జోనల్ అధ్యక్షుడు తొగిటి గంగాధర్,పల్లెర్ల ప్రభాకర్, వేముల కిషన్రావు,ఎస్ డి తయార్, వెంకట్రావుతో పాటు పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐలయ్య కుటుంబానికి ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలి

**-అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన కుటుంబసభ్యులు**



**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 8 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి ముం డలం నామాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు సెప్టెంబర్ 26న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ కు హాజరైన సందర్భంలో ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ మరణించారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఆయన భార్య పిల్లలు అదనపు కలెక్టర్ రాజా గౌడ్కు గురువారం వినతి పత్రం సమర్పించారు. వారి వెంట ఉన్న స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలోనే ఐలయ్య గుండెపోటుకు గురైనందున ఎన్నికల ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి ఐలయ్య కుటుంబాన్ని అదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు కొత్త సర్పంచులు కృషి చేయాలి

**-కూరపాటి ఫౌండేషన్ చైర్మన్ డా.కూరపాటి రమేష్**
**-హుజురాబాద్‌లో కొత్త సర్పంచులకు సన్మానం**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 8 :** ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులు, పంచాయతీల కార్యవర్గాలు ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కూరపాటి హాస్పిటల్స్ అధినేత డా. కూరపాటి రమేష్ కోరారు. హుజురాబాద్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూరపాటి హాస్పిటల్స్ అధినేత డా. కూరపాటి రమేష్, డా. కూరపాటి రాధిక అభినందన సభను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ప్రజాప్రతినిధులను సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. కూరపాటి రమేష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సేవా సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామస్థాయిలో విస్తరించేందుకు కూరపాటి ఫౌండేషన్, కూరపాటి హాస్పిటల్స్ ఎప్పుడూ ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నాల పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**-లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి, గోదావరి ఖని దాతృత్వానికి ప్రశంసలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 08 :** మంథని మండలంలోని కన్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి, గోదావరిఖని ఆధ్వర్యంలో గురువారం రోజున స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 40 వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, ప్రభుత్వం అందించే సహాయానికి తోడు వారి ఇతర విద్యా అవసరాలను తీర్చేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినంద నీయమని పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం సాఫీగా సాగేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి లయన్ కొమురవెల్లి రోహిత్ స్పాన్సర్‌గా వ్యవహరించగా, లయన్ కొమురవెల్లి రాహుల్, లయన్ కోదాటి ప్రవీణ్, లయన్ జై ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులను పాఠశాల ఉపాధ్యాయ బృందం పైడిద్య రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్, మధు ఘనంగా సన్మానించారు.

## ఆనవాయితీతో ఉపసర్పంచ్ రాజీనామా

**-నూతన ఉప సర్పంచ్ పదవికై డిమాండ్**

**చురకలు విలేకరి,మల్లాపూర్,జనవరి 8 :** నాటి నుంచి నేటి వరకు ఆనవాయితీగా వస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్ పదవిల ఒప్పందానికి తలొగ్గి ఉపసర్పంచ్ పదవికి రాజీనామా చేసిన సంఘటన మల్లాపూర్ మండలంలోని నడికూడా గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నడికూడా గ్రామానికి అనుసంధానంగా ఓ పల్లె ఉంది. గ్రామానికి చెందిన వారు సర్పంచ్ ఎన్నికైతే ఉప సర్పంచ్ పదవిని పల్లెకు కేటాయించాలి అనేది అనవాయితీ వస్తుంది.అయితే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు రెండు నడికుడ గ్రామానికి చెందిన వారు తీసుకోవడంతో పల్లె ప్రజలు గత కొన్ని సంవత్సరల నుంచి ఉన్న ఆనవాయితీని నడికూడా గ్రామస్తులు ఉల్లంఘించారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో గురువారం ఉపసర్పంచ్ పదవికి నడికుడ గ్రామానికి చెందిన వ్యక్తి స్థానిక ఎంపీడీవో శ్రీకాంత్ కు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు.దీంతో పల్లెలో ఉపసర్పంచ్ పదవికి బారీగా డిమాండ్ పెరిగినట్లు తెలుస్తోంది.

## అంగన్వాడీ ఆకస్మిక తనిఖీ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,జనవరి 8 :** మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ మొదటి అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం డిడబ్ల్యూఓ అధికారి నరేష్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ మేరకు పిల్లల బరువు,ఎత్తులను పరిశీలించి రోజువారీ పిల్లల హాజరు నమోదును పరిశీలించారు.అనంతరం పిల్లలకు అందించే పోషకహర పదార్థాలపై తల్లులకు అవగాహనా కలిపించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఇందులో సూపర్వైజర్ హేమలత,టీచర్ లావణ్య మరియు రజిత ఉన్నారు.

## జిల్లా దివ్యాంగుల కమిటి ఎన్నిక



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 8 :** జగిత్యాల జిల్లా దివ్యాంగుల కమిటిని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా లంక దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అస్గర్ మహమ్మద్ ఖాన్, మేక అంజయ్య, ముత్తు మహేష్, ఎడిపెల్లి శ్రీనివాస్,మాసం నర్సయ్య, ఎండి. హఫీజ్, బూతగడ్డ అంజన్న, ప్రధాన కార్యదర్శిగా బోలిశెట్టి రాజేష్, అన్నపు రాజేందర్, కోశాధికారిగా గొల్లపల్లి శ్రీధర్, సంయుక్త కార్యదర్శిగా మాడిశెట్టి రాజు, పోచమ్మ, లలిత, గౌరవ సలహాదారులుగా గుడిసెల గంగాధర్, గౌరిశెట్టి చంద్రశేఖర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు లంక దాసరి. శ్రీనివాస్ను సంఘ సభ్యులు అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## డైరీని ఆవిష్కరించిన ఆర్డివో



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 8 :** మెట్‌పల్లి సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్ , డైరీలను గురువారం మెట్పల్లి ఆర్డివో శ్రీనివాస్ అసోసియేషన్ ప్రతినిధులతో కలసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి డివిజన్ అధ్యక్షుడు ఉజ్జల బుచ్చి రెడ్డి,ప్రధాన కార్యదర్శి చౌడల కమలాకర్, ఉపాధ్యక్షులు మందనపల్లి స్వామి, రాజారాం, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణంలో తిరుగులేని శక్తిగా ఎంఐఎం

**-మాజీ కార్పొరేటర్ లింగంపల్లి శ్రీనివాస్ -ఎంఐఎంలో చేరిక -కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన గులాం అహ్మద్ హుస్సేన్**




**చురకలు విలేకరి, కరీంనగర్, జనవరి 8 :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ నగరంలో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటుతుందని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్, దళిత నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్ తో పాటు 50మంది యువకులు ఎంఐఎం పార్టీలో చేరారు. ఎంఐఎం పార్టీలో చేరిన వారికి గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ జాతీయ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గత ఆరు సంవత్సరాలుగా కరీంనగర్ టౌన్ కమిటీ సభ్యులు, పార్టీ డివిజన్ల కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు పట్టుకొమ్మల్లా పార్టీ విస్తరణ,నిర్మాణం కోసం అలుపెరుగకుండా శ్రమిస్తున్నారని, దాని ఫలితమే ప్రస్తుతం నగరంలో ఎంఐఎం పార్టీ బలోపేతం అవుతూ,తిరుగులేని శక్తిగా తయారైందన్నారు.ఎంఐఎం పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారని దీని ఫలితంగా ఎంఐఎం పార్టీలో చాలామంది మాజీ ప్రజాప్రతినిధులు యువకులు, పార్టీ బలోపేతం కోసం చేరుతున్నారని చెప్పారు. ఆయా డివిజన్లో ప్రజా మద్దతు ఎక్కువగా ఉన్న వ్యక్తులకు ఎంఐఎం పార్టీ టికెట్లను కేటాయించే దిశగా ఆలోచన చేస్తుందన్నారు. పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లు పార్టీ అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితుడినై ఏంఐఎంలో చేరినట్లు తెలిపారు.ఈసందర్భంగా వీరికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, నాయకులు సాజిద్, అంజద్ ఖాన్, సమీ, యఖూబ్ ఖాన్, ఎజాజ్, లతో పాటు లింగంపల్లి రవీందర్, చాంద్, ఖాజా మొయినుద్దీన్, షారుఖ్, సుమిత్, వంశీ, కుమార్, ప్రవీణ్, సుధాకర్, రోషన్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

**-డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 8 :** విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి సూచించారు. గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాల వలన కలుగు అనర్థాల పై అవగాహన లో భాగంగా - సే నో డ్రగ్ అనే నినాదం తో గురువారం అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని టిటిఎస్ అంతర్గం రామాలయం గ్రౌండ్ లో అంతర్గం పోలీస్ ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలతో విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వీటి వినియోగం వలన తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని, మీ గ్రామాలలో, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం వుంచబడుతుందని డిసీపీ తెలిపారు. సైబర్ నేరాలపై డిసీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నేర గాళ్ళు టెక్నాలజీ వినియోగించుకొని నేరాలకు పాల్పడుతున్నారని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి మీ సెల్ ఫోన్లకు, ఈమెయిల్ కు వచ్చే సందేశాల పట్ల అప్రమత్తం వుండాలని. తెలియని వెబ్ సైట్లలో మీ వ్యక్తిగత సమాచారం, ఫోటోలను పోస్ట్ చేయవద్దని, ప్రధానం గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లావాదేవీలు జరపవద్దని, అలాగే పెట్టుబడులు పెట్టవద్దని డీసీపీ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, గంజాయి వంటి మత్తుపదార్థాల వలన కలుగు అనర్థాలపై పాటల రూపంలో నాటకాల రూపంలో స్కిట్ చేసి ప్రజలలో అవగాహన చైతన్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, అంతర్గం ఎస్ ఐ వెంకట్, 300 మంది మండలం ప్రజలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేయాలి

**-మల్యాల సీఐ నీలం రవి**

**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 8 :** నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచులు గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేయాలని మల్యాల సీఐ నీలం రవి అన్నారు. గురువారం మల్యాల మండల కేంద్రంలో మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులతో సీఐ నీలం రవి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవి మాట్లాడుతూ గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలీసులకు తెలుపాలని, గ్రామాల్లో శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేయాలని, కమ్యూనిటీ పోలీసింగ్పై అవగాహన కల్పించారు. అనంతరం ఖండారి ముత్యంరెడ్డి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లు సీఐ నీలం రవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్ఐ నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**చురకలు విలేఖరి పెగడపల్లి, జనవరి 08 :** పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో నంచర్ల గ్రామంలో మృతి చెందారు. పెగడపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి గంద్ర వెంకట్ రావు తండ్రి ముత్యం రావు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో పెగడపల్లి మండల కేంద్రంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి నంచర్ల, పెగడపల్లి గ్రామాలలో మృతుల కుటుంబాలను గురువారం కలిసి పరామర్శించి,నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆరవెల్లి సర్పంచ్ఉప్పులంచ లక్ష్మణ్,నందగిరి మాజీ సర్పంచ్ గాజుల రాకేష్, గంగ మల్లేశం,గాలిపల్లి సత్తయ్య,గోపి పరామర్శించిన వారిలో ఉన్నారు.ఈ పరామర్శలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, మాజీ సర్పంచులు గోలి మహేందర్ రెడ్డి, తాటిపర్తి శోభారాణి,నంచర్ల గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ చాట్ల భాస్కర్,నాయకులు ముంజ మధుకర్‌గౌడ్,లింగంపల్లి పెద్ద సత్యం,సాయిల్ల రాకేష్,సుంకె రాద, కొల్లూరి కుమార్,పచ్చిమట్ల మహేష్,జగన్,చేపూరి మహేందర్, తదితర నాయకులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన



**చురకలు విలేఖరి,బీర్‌పూర్,జనవరి 8 :** బీర్ పూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామంలో గురువారం ఉద్యానవన, వ్యవసాయ శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్ రంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి.రాజేష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలను 90 శాతం సబ్సిడితో పొందవచ్చని, ప్రతి ఎకరానికి ఏడాదికి 4200 నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం అందిస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ అధికారి ఎల్.రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐగా రఫీక్



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్,జనవరి 8 :** కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా గురువారం నాడు రఫీక్ ఖాన్ విధుల్లో చేరారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐటీ కోర్ సిఐగా విధులు నిర్వహించిన ఆయన కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు.కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌లో రఫక్ ఖాన్ గురువారం బాధ్యతలు తీసుకున్నారు.